కర్నూలు | నంద్యాల వార్త

21 మార్చి , 2025 శుక్రవారం పేజీలు 4

టెక్నాలజీతో క్రైమ్ కంట్రోల్ ఎస్పీ విక్రాంత్

ఆధునిక సాంకేతికతతో నేరస్థుల పై నిఘా.. పోలీసు అధికారులతో ఎస్పీ నేర సమీక్ష

కర్నూలు, మార్చి 20, ప్రభాతవార్త : పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీ లు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వర్చువల్ విధానంలో పాల్గొన్న సిఐడి ఐజి వీనిత్ బ్రిజ్ లాల్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. సిఐడి ఐజి సిసిటిఎన్ఎస్ గురించి జిల్లా ఎస్పీ తో మాట్లాడారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లా డారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు.కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశాన్నీ సీసీటీఎన్ఎస్ అప్లికేషన్‌లో నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపర్చాల న్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ సిడి పైళ్ళను ఆయా పోలీసు అధికారులు సిసిటిఎన్ఎస్ లో నమోదు చేసారో లేదో అని ఆరా తీశారు. సీసీటీఎన్ఎస్‌లో ముఖ్యంగా గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులలో పార్ట్ 1, పార్ట్ 2 సీడీలు అప్డేట్‌గా ఉండేలా చూసుకోవాలన్నారు. మర్డర్ కేసుల్లో, 174 సిఆర్‌పిసి కేసుల్లో త్వరితగతిన పురోగతి పొందేలా చూసుకుంటూ అభియోగ పత్రాలను వీలైనంత తొందరగా కోర్టులో ధాఖలు చేయాలన్నారు. డిఎస్పీ స్థాయి అధికారులు దర్యాప్తు చేస్తున్న పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఏర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు , హేమలత , భాస్కర్ రావు,ట్రైనీ డీఎస్పీ ఉష శ్రీ ,సిఐలు ,ఎస్సైలు పాల్గొన్నారు.

సమాజసేవతోనే.. సంతృప్తి

– రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్

కర్నూలు విద్య, మార్చి 20, ప్రభాతవార్తః సమాజసేవతో సంతృప్తి కలుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. ప్రతి వ్యక్తి తన సంపాదనలో కొంతశాతం సమాజసేవకు వినియోగిస్తే దేశం పురోగతి సాధిస్తుందని ఆయన అన్నారు. నూతనంగా ప్రారంభించిన ఆయత్ ఫౌండేషన్‌సేవా సంస్థ లోగోను తన నివాసంలో ఆవిష్కరించిన సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజాన్ని తన కుటుంబంలా భావించినప్పుడే ప్రగతి ఫలాలు అందుతాయన్నారు. పోలీస్‌శాఖలో విశేష సేవలు అందించిన రిటైర్డ్ డిఎస్పీ మహాబూబ్ బాషా సమాజసేవా రంగంలోకి రావడం అభినందనీ యమన్నారు. ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహాబూబ్ బాషా మాట్లాడుతూ ఒక మంచి సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో తాము ఈసంస్థను ప్రారంభించామనా న్నారు. మారుతన్న కాలానికను గుణంగా రాబోయే తరాల కోసం ఒక వినూత్న ప్రణాళికతో తమ కార్యచరణను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆనందరావు, రామమోహన్‌రెడ్డి, వెంకట్రాముడు, నాగేశ్వరబాబు, సూర్యకుమార్, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో.. చూసొద్దామా..!

- అంతరిక్ష కేంద్రానికి ఆహ్వానం
- 9వ తరగతి విద్యార్థులకు అవకాశం
- మార్చి 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు గడువు

బాల్యదశలోనే విద్యార్థులను సైన్సు అంతరిక్ష సాంకేతిక రంగాలవైపు మళ్లించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కృషి చేస్తోంది. అంతరిక్ష వీక్షణం ఉప గ్రహాల ప్రయోగాలు వంటి వాటిపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చి శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా మాట్లాడుతూ భావితరాల వారిని అంతరిక్ష శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు యువ విజ్ఞాన కార్యక్రమం (యువికా) కింద 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఇందుకు సంబంధించి షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు మార్చి 23వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు గడువు ప్రకటించింది.

హోలహర్వి, మార్చి20, ప్రభాతవార్త; 8వ తరగతిలో విద్యార్థులకు వచ్చిన మార్కులను 50 శాతం గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థు లకు అదనంగా 15 శాతం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే క్విజ్‌లో 10 శాతం, సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థులకు 5 శాతం కేటాయించి ఎంపిక చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– చక్కటి అవకాశం..

అతరిక్ష రగంపై ఆసక్తి కలిగించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుంది. 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చక్కటి అవకాశం. జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు మే 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు శ్రీహరికోటలోని సతీష్‌ధావనన్ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లి అక్కడ విశేషాలు వివరిస్తారు. ఇస్రో సంస్థలోని శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో చర్చించవచ్చు. ఆస్ట్రోఫిజిక్, ఆస్ట్రోబయాలజీ, మెటీరియల్ సైన్స్ , కంప్యూటర్ సైన్స్‌లపై అవగాహన కల్పిస్తారు. అలాగే ఇస్రో చైర్మన్‌తో సంభాషన చేసే అవకాశం కలుగుతుంది.

– లక్ష్యం ఇది...

అంతరిక్ష పరిజ్ఞానంలో మన దేశం పలు విజయాలతో అగ్ర రాజ్యాల సరసన నిలిచింది. ఈ స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపేవారిని ఆ స్థాయిలో తీర్చిదిద్దేందుకు యూవికా ఏర్పాటు చేశారు. ఇలా భావితరాల శాస్త్రవేత్తలను తయారు చేయాలనుకుంటున్నారు. ప్రతిభావంతుల కోసం ఇస్రో ప్రకటన జారీ చేసింది.

– దరఖాస్తులు ఇలా...

• వివరాలు 2లో

అసభ్యంగా ప్రవర్తించిన స్కూల్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు

– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి

ప్యాపిలి మండలం ఏనుగుమర్రి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాంఘికశాస్త్ర సూ ్కల్ అసిస్టెంట్ ఎం.బొజ్జన్నను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనందున సస్పెండ్ చేసినట్లు కలెక్టరు తెలిపారు. విధినిర్వహణలో అలసత్వం వహించడమే కాకుండ విద్యార్థుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించినట్లు ఎంఇఓ, డిప్యూటీ విద్యాశాఖాధికారి వారి నివేదికల్లో వెల్లడించారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రజలు స్కూల్ అసిస్టెంట్ బొజ్జన్నపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నివేదికలో తెలిపారన్నారు.పాఠశాల విద్యార్థినులను విచారించగా స్కూల్‌అసిస్టెంటు అసభ్యంగా ప్రవర్తించి నట్లుగా తెలిపినట్లు నివేదికలో పొందుపరిచారన్నారు. గతంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్‌ను ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించిన ప్పటికి మార్పు రాకపోవడం విచారకరమని నివేదికలో తెలియజేశారన్నారు. విద్యార్థినులపై స్కూల్ అసిస్టెంట్ బొజ్జన్న ప్రవర్తన సరిగా లేని కారణంగా ఉపాధ్యాయుల నీతి నియమావళి(ఆర్‌టిఇ యాక్ట్, సెక్షన్ 17)ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయినందు వల్ల స్కూల్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసినట్లు కలెక్టరు తెలిపారు.

తాగడానికి నీళ్లు ఇవ్వండయ్య..!

: నెల రోజులుగా గ్రామంలో రాని నీళ్ళు

: అధికారుల నిర్లక్ష్యం.. జటిలంగా మారుతున్న నీటి సమస్య

ప్యాపిలి మార్చి 20ప్రభాతవార్త: అసలే వేసవి కాలం.. ముదురుతున్న ఎండలు.. పెరుగుతున్న ఉష్ణతాపాలు.. గొంతు తడుపు కోవడానికి గుక్కెడు నీరు దొరకని దుస్థితి.. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడి అల్లాడుతున్న ప్రజలు..ముందస్తు ప్రణాళికలు లేని అధికారులు.. మాటలకే పరిమితమైన పాలకుల వల్ల పల్లెల్లో నీటి సమస్య తాండ విస్తోంది. మండలంలోని ఎన్. రాచర్ల గ్రామంలో నెల రోజుల నుంచి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.తాగునీటి కోసం తోటల్లోని బోర్ల వద్దకు వెళ్లుతు న్నామని వాపోతున్నారు. నీళ్లు లేక అల్లాడిపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు లేక పోవడం వల్ల నీళ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గొంతు తడుపు కోవాడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వండి సారూ అంటూ వేసుకుంటున్నారు....

వార్తా ప్రభావం

అనుమతి లేకుండా ఆర్ఎంపీలు క్లీనిక్‌లు నిర్వహిస్తే చర్యలు

– డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘురామ్‌రెడ్డి

– గూళ్యంలో ఆకస్మికంగా ఆర్ఎంపీ క్లీనిక్‌ల తనిఖీలు

హోలహర్వి, మార్చి20, ప్రభాతవార్త; అనుమతి లేకుండా ఆర్ఎంపీ క్లీనిక్ నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘురామ్‌రెడ్డి ఆర్ఎంపీల వైద్యులను హెచ్చరించారు. ఈనెల 14వ తేదీన వార్తా దినపత్రికలో అందరూ శంకర్‌దాదాలే అనే శీర్షిక వెలువడింది. ఇందుకు స్పందించిన పత్తికొండ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘురామ్‌రెడ్డి గురువారం గూళ్యం గ్రామంలో ఆకస్మికంగా ఆర్ఎంపీ క్లీనిక్‌లను తనిఖీ చేశారు. ఆర్ఎంపీ క్లీనిక్‌లో మందులను పరిశీలించారు. ఆర్ఎంపీ వైద్యులు రోగులకు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని సూచించారు. ఇంజెక్షన్లు, సెలిన్ బాటిల్ ఎక్కించరాదన్నారు. కొంతమంది ఆర్ఎంపీ వైద్యులు అనుమతి లేని మెడికల్ షాపులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు నిర్వహిస్తున్నారన్నారు. వారిపై కేసులు నమోదు చేసి మెడికల్ షాపులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనుమతి లేని మెడికల్ షాపులు ల్యాబ్ టెక్నీషియన్‌లు, క్లీనిక్‌లు నిర్వహించే వారికి నోటీసులు జారీ చేశారు. ఈయన వెంట వైద్యాధికారి మన్సూర్‌వలి, సూపర్‌వైజర్ అబ్రహం, ఏఎన్ఎంలు జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటనను సక్సెస్ చేయాలి ..జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

: పూడిచర్ల లో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, కలెక్టర్

కర్నూలు, మార్చి 20 ప్రభాతవార్త : ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేసి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఓర్వకల్లు మండలం పూడి చెర్ల గ్రామ పరిధిలో ఉన్న రైతు పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి, తదుపరి బహిరంగ సభలో పాల్గొననున్న సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, భద్రత గురించి ఎస్పీ తో చర్చించారు. సుమారు 4 వేల మంది వరకు బహిరంగ సభకు హాజరవుతారని, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. స్టేజ్ అరేంజ్మెంట్స్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించి ఆర్ అండ్ బి ఎస్ ఈ కి పలు సూచనలు ఇచ్చారు. వేదికపై చేయవలసిన ఏర్పాట్లను చూసుకోవాలని జడ్పీ సీఈవో ను ఆదేశించారు. పారిశుధ్య చర్యలు,శిలా ఫలకం ఏర్పాటు, బ్యాక్ డ్రాప్, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సౌండ్ సిస్టమ్, ఎల్ ఈ డి లు, తదితర ఏర్పాట్లపై తగిన చర్యలు

తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని, శుక్రవారం సాయంత్రం ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు .. అనంతరం కలెక్టర్, ఎస్పీ ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ ను సందర్శించి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు ..

సంగమేశ్వర దర్శనం.. సర్వ పాపహరణం

- తొలిపూజ అందుకున్న సంగమేశ్వరుడు

కొత్తపల్లె, మార్చి 20, ప్రభాతవార్తః సప్తనదుల్లో స్నానం ఆచరించి సంగమేశ్వరున్ని దర్శనం చేసుకుంటే పాపాల నుండి విముక్తి కలిగి మోక్షం లభించి నరకంలోకి ప్రవేశం తప్పుతుందని భక్తుల నమ్మకం అందువల్లే ఈ ఆలయం ఏడాదిలో కొన్ని నెలలు మాత్రమే దర్శన భాగ్యం ఉండడంతో దర్శనం కోసం భక్తులు ఎదురుచుస్తుంటారు. జూలై చివరివారంలో కృష్ణమ్మ పరవళ్ళతో ఆలయం పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి చేరింది. శ్రీశైల జలాశయ నీటిమట్టం క్రమేపి తగ్గుతూ 8 నెలల తరువాత ఆలయం పూర్తిగా గురువారం బయటపడింది. ధర్మరాజుచేత ప్రతిష్టింపబడిన వేపదారుని లింగం సగభాగం దర్శనమిచ్చింది. పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో ఆలయ అవరణలో నిల్వ ఉన్న నీరు. బురదను శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారు. గురువారం సగభాగం బయటపడ్డ వేపదారు శివలింగం వినాయకుడు తదితర దేవతామూర్తులకు తొలిపూజ అందుకున్నారు. సంగమేశ్వరం వేల సంవత్సరాల క్రితమే కలిగి వున్న అధ్యాత్మిక ప్రాంతం. ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయించిన స్థలం. ప్రపంచంలోనే ఏడునదులు కలిసే ఏకైక ప్రాంతంః నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరంలో తుంగ, భద్ర, క్రిష్ణ, వేణి, భీమ, మలావహరిణి, భనవాసి అనే ఏడు నదులు కలిసే అద్భుతమైన ప్రదేశం. పురాణాల ప్రకారం ప్రజల పాప ప్రక్షాళన చేస్తు పావులను పునితులుగా మారుస్తున్న గంగానదికి కార్యరూపం వచ్చిందని ఆ రూపం పొగొట్టడానికి సమస్థ తీర్థాలతో జలకమాడుతూ తిరుగుతూ సంగమంలో స్నానం చేసి హంస రూపం పొందిందని కథనం పాప నివృత్తి అయిందున ఈ ప్రదేశానికి నివృత్తి సంగమేశ్వరం అని పేరు.

నాలుగు నెలలే పూజలుః ఆలయ సముదాయం ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమయిపోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు నిర్మించారు. సుమారు 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు చుట్టు ప్రాకారం నిర్మించినట్లు శిధిలాను చుస్తుంటే అర్థం అవుతుంది. ప్రస్తుతం కనిపించే ఆలయం అత్యంత సాదాసీదగా ఉంటుంది. ముఖ మండపం పూర్తిగా శిధిలమైపోగా అంతరాలయం, గర్భాలయాలు మా త్రమే దర్శనమిస్తున్నాయి. గర్భాలయంలో సంగమేశ్వరుడు పూజలు అందుకుంటున్నారు. శివుడు వెనకవైపున ఎడవైపు భాగంలో శ్రీలలితాదేవి కుడివైపున వినాయకుడు దర్శనమిస్తారు. శ్రీశైలం ప్రాజెక్టు నీటిలో ఈఆలయం పూర్తిగా మునిగిపోవడం వల్ల నిత్యం పూజలు జరగవు ఏడాదిలో నాలుగు నెలలు మాత్రమే పూజలు జరుగుతాయని

వక్ఫ్‌బోర్డును మరింత పటిష్టం చేస్తాం

– రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీల సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్

నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి

వక్ఫ్‌బోర్డును మరింత పటిష్టంగా మార్చి ఆస్తులను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీల సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. ఎపి శాసనసభలో గురువారం వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణపై ఎన్ఎండి.ఫరూక్ ప్రసంగించారు. వక్ఫ్ ఆస్తులు మైనార్టీలకు సంబంధించి కీలకమైన ఆస్తులుగా ఉన్నాయన్నారు. ఆస్తులను కాపాడటం మా బాధ్యతగా భావిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వక్ఫ్ ఆస్తులపై జరిగిన ఆక్రమణలను తక్షణమే తొలగించేందుకు కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి వాటిని ఆదాయవనరులుగా మార్చి మైనార్టీల సంక్షేమంకోసం ఉపయోగపడేలా ప్రణాళికబద్ధంగా పనిచేస్తామని ఎన్ఎండి.ఫరూక్ తెలిపారు.

యాగంటి ఉమ్మామహేశ్వరస్వామి హుండీ లెక్కింపు

– నాలుగు నెలల కాలానికి నగదు రూ.29.18లక్షలు

బనగానపల్లె, మార్చి20, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఆలయ ఈవో చంద్రదుల సమక్షంలో గురువారం ఆలయం హుండీలను లెక్కింపు చేశారు. 29/10/2024 నుండి 20/3/2025 వరకు నాలుగు నెలల 22 రోజులకు సంబంధించి ఈ లెక్కింపు కార్యక్రమం కొనసాగింది. ఇందులో నగదు రూపేణా రూ.29,18,630లు రాగా బంగారం, వెండి వస్తువులు సమర్పణ కాలేదని తనిఖీ అధికారి పి.హరిచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి మౌలీశ్వరరెడ్డి, అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, సేవకులు, పోలీసులు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాను నిర్మూలించాలని గ్రామ సభ

: బైక్, 60 లీటర్ల నాటుసారా సీజ్, ముద్దాయిలు అరెస్టు

ఆత్మకూరు,మార్చి20,ప్రభాతవార్త: నాటుసారా తయారీ, అమ్మకాలకు పాల్పడి నట్లయితే కేసులు తప్పవని ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామం నందు నంద్యాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నవోదయంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటుసారా వలన కలుగు దుష్ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కలి ్పచడం జరిగిందన్నారు. గ్రామం నందు ఎవరైనా నాటుసారాయి తయారు చేసిన రవాణ, అమ్మకం చేసిన టోల్ ఫ్రీ నెంబరు 14405 సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం సిద్దాపురం క్రాస్ దగ్గర దాడులు జరిపి బజాజ్ మోటర్ సైకిల్, ముగ్గురు ముద్దాయిలు 60 లీటర్ల నాటుసారాను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ నెంబరులు 9440902585, 9177299067, 8328307774 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ గ్రామసభలో ఎక్సైజ్ సిబ్బంది, రెవెన్యూ ఆర్ఐ ఆంజనేయులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెదపా పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పని చేయండి

: కార్యకర్తల సమావేశంలో తెదేపా ఇన్చార్జి తనయుడు..యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్

హోళగుంద, మార్చ్ 20,ప్రభాతవార్త : తెదపా పార్టీ కోసం అందరు కలిసికట్టుగా పనిచేయాలని ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వీరభద్ర కొడత నాయుడు గిరి మల్లేష్ గౌడ్ అన్నారు గత రెండు రోజుల క్రితం కొందరు వైసీపీ పార్టీ కార్యకర్తలు టిడిపిలోకి వస్తున్నా మాట వాస్తవం అన్నారు వైసీపీ పార్టీ నాయకులను తెలుగుదేశం పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వర్గ విభేదాలు వీడి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని గిరి మల్లేష్ గౌడ్ అన్నారు.గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకుల,కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్వహించడం ప్రతి ఒక్క కార్యకర్త అందరూ కలిసికట్టుగా ఉండాలని ఉద్దేశమే ఈ యొక్క సమావేశం అన్నారు వైసిపి నాయకులను పార్టీలో చేర్చుకుంటారనే వదంతులు నమ్మవద్దని, గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.

వర్గాలుగా విడిపోయి భేదాభిప్రాయాలు పెట్టుకోకూడదని, తెలుగుదేశం పార్టీ కుటుంబంలో ఎన్ని బేధాలు ఉన్న అందరూ కలిసి కుటుంబ సభ్యులుగా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అదేవిధంగా ప్రతి బుధవారం ఆలూరు తెదేపా కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ చేపట్టడం జరుగుతుందని నాయకులకు గానీ కార్యకర్తలకు గానీ ఎలాంటి సమస్యలు ఉన్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీ రూపంలో ఇస్తే ఖచ్చితంగా పరిష్కారం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో 164 స్థానాల్లో కూటమి ప్రభుత్వం సత్తా చాటి అధికారం చేపట్టిన విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని కార్యకర్తలు నాయకులు ఆ దిశగా పని చేయాలని అన్నారు.పార్టీలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్రతి 30 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్చార్జ్ గా వ్యవహరిస్తారన్నారు.ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. సాధికార సారథులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు.ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని ప్రతి కార్యకర్తను గుర్తించి, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వర్గ విభేదాలు వీడి ప్రతి ఒక్కరు పార్టీ కోసం కుటుంబ సభ్యులు లాగా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, , తెదేపా సీనియర్ నాయకులు పంపాపతి, అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, అబ్దుల్ రహిమాన్, ఎల్లార్తి మల్లికార్జున,మైనార్టీ కార్యదర్శి ఆదం, దిడ్డి వెంకటేష్, శాలి అమాన్, శాలి మెహబూబ్ భాష,అంజి,జాకీర్,తెలుగు యువత జిల్లా కార్యదర్శి సురేంద్ర,తిక్క స్వామి,సిద్దు, టిఎన్ఎస్ఎఫ్ మల్లి, ఎల్లార్తి మహేష్, ఎంపిటిసి బసప్ప, సర్దార్, మండల తెదేపా నాయకులు కార్యకర్తలు, బిజెపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇస్రో.. చూసొద్దామా..!

(మొదటి పేజీ తరువాయి) : ఇస్రో ప్రధాన వెబ్‌సైట్‌లో మార్చి 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. హెచ్‌టీటీపీఎస్;// డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఐఎస్ఆర్ఓ డాట్ జీవోవీ ఇన్/యూవీ డాట్ కం హెచ్‌టీఎంఎల్ లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఎంపికైన వారి జాబితాను ఏప్రిల్ 9న విడుదల చేస్తారు. మే 18న విద్యార్థులకు ఆహ్వానం అందజేస్తారు. మే 19వ తేదీ నుంచి 30వ తేదీ వరకు యూవికా-2025 నిర్వహిస్తారు. మే 31తో కార్యక్రమం ముగుస్తుంది.

ఉన్నతస్థాఇని అధిరోహించవచ్చు
- హుసేని, పాఠశాల హెచ్ఎం, హాలహర్వి

టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రతి మారుమూల గ్రామాల్లో ఉన్న విద్యార్థి కూడా ఉన్నతస్థాయి అధిరోహించడానికి కల్పిస్తున్న అవకాశాల్లో ఇది ఒక్కటి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేలా సైన్స్ టీచర్లు కృషి చేయాలి.

ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలి
- ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

నియోజకవర్గంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులతో ప్రతిభా అన్వేషణ రాయించడం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలను కలుసుకునే అవకాశం కల్పిస్తారు. ఇలాంటి అరుదైన అవకాశాన్ని విద్యార్థి దశలోనే పొందితే కచ్చితంగా దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదుగుతారు. ప్రధానోపాధ్యాయులు దీనిని బాధ్యతగా తీసుకుని రిజి స్ట్రేషన్ చేయించాలి.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించేలా చర్యలు తీసుకోవాలి

- సీడీపీవో శశికళ

ఆలూరు రూరల్, మార్చి20, ప్రభాతవార్త: చిన్నారులను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేయాలని ఆలూరు సీడీపీవో శశికళ సూచించారు. పోషణ్ బి పడాయ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆలూరు ప్రాజెక్టు పరిధిలో 167 అంగన్‌వాడీ కేంద్రాల్లోని సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. 0 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు నవచేతన, 3 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలకు ఆదర్శ కార్మికులు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శిక్షణ పొందిన సూపర్‌వైజర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని సీడీపీవో శశికళ తెలిపారు.

ఐసీడీఎస్ అధికారుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

కొలిమిగుండ్ల, మార్చి20, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఎంపిడివో ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని తెలియజేశారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ్ బి పడాయ్ బి కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు అంగన్‌వాడీ కేంద్రాల పట్ల అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు.

ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లండి

ఆత్మకూరు,మార్చి20,ప్రభాతవార్త: పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లి ప్రజలకు చేరువ కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్, నాయకులు రాజశేఖర్‌లు అన్నారు. పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఇళ్ళ స్థలాలు పోరాటాలు త్రాగునీరు ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను నిత్యం అంటిపెట్టుకొని ఉండాలని వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు ఉధృతం చేసి న్యాయకత్వాని పెంపోందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు నరసింహానాయక్, రణదీర్, సుధాకర్, రామ్ నాయక్, సురేంద్ర, ఇస్మాయిల్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి వర్కర్లకు నవ చేతన కార్యక్రమంపై శిక్షణ

ఆత్మకూరు,మార్చి20,ప్రభాతవార్త: అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే 0 నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు నవ చేతన కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పోషణ గురించి అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజరులు సూర్యకుమారి, శివకుమారి, అంజలి, కుమారి, కోమల, రమ, వినోలియాలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ బి పడాయిబి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేటేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ వారి సహకారంతో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బండిఆత్మకూరు, వెలుగోడు, ఆత్మకూరు మండలాలకు చెందిన అంగన్‌వాడి వర్కర్లకు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే 0 నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు ఆదర్శ శీల కార్యక్రమం క్రింద వారికి ఆటపాటలతో కూడిన విద్యను నేర్పించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవలసిన బాద్యత వర్కర్లపై ఉందన్నారు. పిల్లలు శారీరకంగా మానశికంగా సామాజికంగా ఎదగడానికి అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పద్మావతిబాయి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

కనకాద్రిపల్లెలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

కొలిమిగుండ్ల, మార్చి20, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో గురువారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన దిశగా ప్రచారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో 206మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోగులకు రెండు నెలలకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ శశిధర్ తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను రోగులకు తెలియజేశారు. క్షయవ్యాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహించవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైన్స్ సీనియర్ మేనేజర్ జయకర్, మైన్స్ డీఎం జియాలాజీ నాయుడు, నరేష్ మరియు సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు ప్రాంత అభివృద్ధికి సహకరించాలి

- ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రనాథ్‌కు వీరభద్ర గౌడ్ వినతి

ఆలూరు రూరల్, మార్చి20, ప్రభాతవార్త:

వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్, ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు మిక్కినేని శివప్రసాద్‌లు ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రనాథ్‌ను కోరారు. విజయవాడలో గురవారం మంత్రిని వారు కలిశారు. అలాగే కర్ణాటక మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. అగ్రహారం మరియు రామదుర్గం కొండల్లో అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని కోరినట్లు ప్రభాతవార్తకు తెలిపారు.

పిల్లల్లో సృజనాత్మక నైపుణ్యాలను పెంచేందుకు అంగన్‌వాడీలు కృషి చేయాలి..

-పోషణ్ భీ..పడాయ్ భీ పై అంగన్‌వాడీలకు శిక్షణ..

కోసిగి, మార్చి 20, ప్రభాతవార్త : పిల్లల్లో సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడానికి తరగతి గదిలో వారిని బంధించకుండా సంభాషణలో పాల్గొనేలా చూడాలని వారిలో దాగి ఉన్నఆకాంక్షలను బయటకు తెచ్చేలా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాల్సి ఉంటుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు భాగ్యలక్ష్మిబాయి, కాత్యాయినీలుఅన్నారు..కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న పోషణ్ భీ..పడాయ్ భీ పై మూడు రోజుల శిక్షణ కార్యాక్రమం స్థానికకస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రారంభించారు.. ఈ శిక్షణ తరగతులను రెండు బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి శిక్షణా ఇస్తున్నారు..ఈ శిక్షణాతరగతులను కోసిగి ఎంఈవో-2 శోభారాణి ప్రారంభించారు... అనంతరం రెండు చోట్ల జరిగిన ఈ శిక్షణా తరగతులలో సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయి,కాత్యాయినీలు అంగన్‌వాడీలకు ప్రత్యేక సూచనలు చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానంతోఏర్పాటు చేస్తున్న ఈ శిక్షణా తరగతుల్లో ప్రతి అంగన్‌వాడీ టీచర్ శ్రద్ధగా విని చెప్పుతున్న విషయాలను తెలుసుకుని అంగన్‌వాడీ కేంద్రాలలో అమలు పరచాలన్నారు.. ముఖ్యంగా ఈ పోషణ్ భీ..పడాయ్ భీ అమలుకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు..పిల్లల్లో భాషా అలాగే అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించడానికి తరగతి గదిలో కొన్ని కార్యకలాపాలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు..ఇందులో భాగంగా ప్రతిరోజు మీ పిల్లవాడు వాడి దిన చర్యలను వివరించమని చెప్పండి.. కథలను వినడం, సృష్టించడం, విస్తరించడం చేయించాలన్నారు..ఇక గ్రామాల్లో జరుగుతున్న పండుగలు, వేడుకలను వారితోనే తెలియజేసేలా చూడాలని, డ్రాయింగ్, పెయింటింగ్, సంగీతం, నృత్యం, సృజనాత్మక రచన, ప్రకృతి అన్వేషణలపైపిల్లలతో చర్చించే విధంగా రూపకల్పన తయారు చేసుకోవాలని సూచలను ఇచ్చారు..ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల ప్రాథమికఅభ్యసాన్ని మెరుగుపడచడానికి కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ విద్యకు ధీటుగా అంగన్‌వాడీలల్లో చిన్నారులకు విద్యపై ఆసక్తి కలిగేలాతీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు..ఈ శిక్షణా తరగతుల్లో కోసిగి మండలంలోని మూడు సెక్టర్ల అంగన్‌వాడీలతో పాటు ఎరిగేరి సెక్టర్ అంగన్‌వాడీలు పాల్గొన్నారు..

పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యే లక్ష్యం

ఆళ్లగడ్డ, మార్చి20, ప్రభాతవార్తః అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటునాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సిడిపిఓ తేజేశ్వరి, ఆళ్లగడ్డ ఎంఈఓ శోభావివేకావతి తెలిపారు. గురువారం 6 సంవత్సరాలలోపు పిల్లల విద్యాభివృద్ధికి నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ ప్రకారం పిల్లలకు నాణ్యమైన విద్యలో మెలకుల కోసం ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆళ్లగడ్డ రుద్రవరం, శిరివెళ్ల మండలాల కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల నందు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ ఎంఈఓ శోభావివేకావతి హాజరయి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల బాల బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యలో మరిన్ని మెలకువలు నేర్పడానికి అంగన్‌వాడీ టీచర్లకు ఈకార్య క్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈమూడు రోజుల శిక్షణ అనంతరం మిగతా మండలాలకు శిక్షణ క్లాసులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అనంతరం మొదటి రోజు శిక్షణ నిర్వహించారు సూపర్‌వైజర్లు దస్తగిరమ్మ, పార్వతీ, కీర్తిలతో పాటు శిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పిల్లలకు నాణ్యమైన ఆహారం అంధించాలి

పత్తికొండ,,మార్చి 20,ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అంధించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుమిత్రమ్మ, నాగేశ్వరమ్మ, తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్తానిక ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో పోషణ్ బి,పడాయ్ బి.కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 0-3 సంవత్సరాల పిల్లలకు నవచేతన 3-6 సంవత్సరాల పిల్లలకు ఆధార్ శిలా,పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు బాల్య అభివృద్ధి సంరక్షణ, విద్య అంధించాలన్నారు. మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన విద్యుత్ అధికారులు, సిబ్బంది

రుద్రవరం, మార్చి 20, ప్రభాతవార్త : మండలంలోని కోటకొండ గ్రామ పరిధిలో మంగళవారం విద్యుదాఘాతానికి గురై ఇద్దరు వ్యక్తులు గాయపడిన విషయం విదితమే. గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను గురువారం విద్యుత్ అధికారులు, సిబ్బంది పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి గురువారం విద్యుత్ సబ్ ఇంజనీరు రాజశేఖర్, సిబ్బంది ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. సబ్‌ఇంజనీరు మాట్లాడుతూ ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించామని, గాయపడిన వ్యక్తులు విద్యుత్ పనులు చేస్తున్న సమయంలో లైన్‌మెన్ ఎల్‌సి రిటర్న్ చేయకపోయినా విద్యుత్ సరఫరా ఎలా అయింది అన్న అంశాలపై ఆరా తీస్తున్నామన్నారు. ప్రమాదంపై విచారణ చేస్తున్నామని పూర్తిస్థాయి సమాచారంతో ఉన్నతాధికారులతో నివేదిస్తామని స్థానిక అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి అందించే వైద్యసేవలలు, వారి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నామన్నారు. బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడి వారిని ధైర్యంగా ఉండాలని సూచించామని సబ్‌ఇంజనీరు తెలిపారు. బాధితరులకు అండగా ఉంటామని సబ్ ఇంజనీరు రాజశేఖర్, లైన్‌మెన్ మల్లయ్యలు తెలిపారు. ఆయన వెంట విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

జనరిక్ ఫార్మసీ కోసం ధరఖాస్తు చేసుకోండి

పాములపాడు (రూరల్), మార్చి 20, ప్రభాతవార్తః పాములపాడు మండలంలోని వివిధ గ్రామాలోల బిసి ఈడబ్ల్యుఎస్ క్యాస్టుకు చెందిన నిరుద్యోగ యువత జనరిక్ ఫార్మసీ కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీసీ ఈడబ్ల్యుఎస్‌కు చెందిన యువతీ యువకులు బిఫార్మసీ లేదా డి ఫార్మసీ చేసిన వారు ఈనెల 22లోపల అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మండలానికి రెండు యూనిట్లు మంజూరునట్లు తెలిపారు. పాములపాడు యూనియన్ బ్యాంకు పరిధిలో ఈ రుణాలు ఇవ్వబడతాయని తెలిపారు. ఒక యూనిట్ రూ.8 లక్షలకు గాను రూ.4 లక్షలు సబ్సిడీ పొందుతుందని రూ.4 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

అట్టహాసంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడి నామినేషన్లు

పత్తికొండ,మార్చి 20,ప్రభాతవార్త: పత్తికొండ బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నిక కోసం గురువారం నామినేషన్లు దాకలు అయ్యాయి. గురువారం స్తానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యక్రమంలో అధ్యక్ష ఎన్నిక కోసం వై.మధుబాబు, డి.బాలబాష ఎన్నికల అధికారి ఎ.మైరాముడుకి ఎన్నికల పత్రాలను అంధించారు. అధ్యక్ష బరిలో ఉన్న వై.మధుబాబు ప్యానల్ ఉపాధ్యాక్షుడుగా జె.రవికుమార్, జనరల్ సెక్రటరీగా జి.బాస్కర్, ట్రెజరర్‌గా ఎస్.సురాజ్‌నబీ, లైబ్రెరియన్ జాయింట్ సెక్రటరీగా ఎం.నరసరావు నామినేషన్లు వేశారు. ఈ సంధర్భంగా ఎన్నికల అధికారి మైరాముడు మాట్లాగుతు పత్తికొండ బార్ అధ్యక్ష మరియు ప్యానల్ సభ్యుల నామినేషన్లను ఈ నెల 20వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం అఇదు గంటల వరకు స్వీకరిస్తారని తెలిపారు. 22వ తేదీ వచ్చిన నామినేషన్లను పరిశీలిస్తామని, 23వ తేదీ నామినేషన్ల విత్‌డ్రా ఉంటాయని, 27వ తేదీ ఎన్నికలు ఉంటాని సాయంత్రం నాలుగు నుండి అయిదు గంటలలోపు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి నెట్టేకల్లు న్యాయవాదులు చంద్రశేఖంర్, నారాయణస్వామి,మహేష్, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్‌బాబు,శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి

: అధికారులకు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ సూచన...

హుళగుంద మార్చి 20,ప్రభాతవార్త : వేసవిని దృష్టిలో ఉంచుకొని వేసవిలో మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఏ ఒక్క గ్రామంలోనూ ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని చూడాలని అన్నారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ముఖ్యంగా పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ మల్లికార్జునయ్యా సూచించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచ్లతో పంచాయతీ సెక్రటరీలతో ఎంపీడీవో విజయ లలిత, ఈవోపీఆర్డి చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డి ఈ ఈ మల్లికార్జునయ్యలు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో ఎల్లార్తి ,కోగిలతోట,నెరణికి, చిన్నహేటు,నాగరకన్వి, గజ్జహల్లి,సుళువాయి, తదితర గ్రామాల సర్పంచులు అందజేసిన వినతులను పరిశీలించి ఆయా గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీలకు తెలిపారు. ముఖ్యంగా నెరనికి, కొత్తపేట , తాండా,హున్నూరు, హున్నూరు క్యాంపు, నాగరకన్వి, తదితర గ్రామాలలో ఫ్లోరైడ్ నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలోనే తమ దృష్టికి వచ్చినట్లు ఇందుకోసం ప్రత్యేకంగా వాటర్ ఫిల్టర్ ,ఆర్వో ప్లాంట్ సదుపాయాన్ని అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీల చర్యలు చేపట్టాలని సూచించారు.మరికొన్ని చోట్ల చిన్నహ్యాట,ఎల్లారెడ్డి గ్రామాలలో పైపులైను నూతనంగా ఏర్పాటు చేయాలని సర్పంచ్ లు ఫిర్యాదు చేశారు.అంతేకాకుండా ఆయా గ్రామాలలో నెలకొన్న తాగునీటి కోసం మండల గ్రాంట్ నిధులతో ప్రత్యేక ట్యాంకులు నిర్మాణం , మరమ్మతులు,చేపట్టి ఎక్కడా కూడా తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, సర్పంచు, మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దేనిని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు రాజశేఖర్ గౌడ్, నాగరాజు ,షఫీ, రంగస్వామి,రాజ్ కుమార్ ,కురువ నాగరాజు, సర్పంచులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంకటరమణి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బీసీ ఎస్టీ గృహ లబ్ధిదారులకు అదనంగా నిధులు

: నూతన గృహాలకు లబ్ధిదారుని ఓటిపి తప్పనిసరి
: లబ్ధిదారులకు అవగాహన హౌసింగ్ ఇన్చార్జి డిఈ ఆదినారాయణ

చిప్పగిరి, మార్చి,20, ప్రభాతవార్త : ఎస్సీ బీసీ ఎస్టీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా నిధులను మంజూరు చేస్తున్నట్లు హౌసింగ్ ఇన్చార్జి డి ఈ ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నంచర్ల, చిప్పగిరి, కుందన గుర్తి గ్రామాలలో హౌసింగ్ లబ్ధిదారులతో డి ఈ సమావేశమై మాట్లాడారు. 2024 డిసెంబర్ 10 నుండి మంజూరై నిర్మించుకున్న గృహాలు కు, నిర్మాణ దశలోనే మధ్య మధ్యలో ఆగిపోయిన గృహాలకు,

మచ్చలేని ప్రజాసేవకుడు..!

– 42ఏళ్లు సర్పంచ్‌గా సేవలందించిన నరసప్ప – గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేసుకున్న ప్రజలు
– మాజీ మంత్రి బివి ముఖ్యఅనుచరుడిగా గుర్తింపు

పెద్దకడుబూరు,మార్చి 20,ప్రభాతవార్త : మారుమూల గ్రామంలో పుట్టి ప్రజా సేవకుడిగా.. మచ్చలేనినాయకుడిగా..వివాద రహితుడిగా.. బసలదొడ్డి గ్రామానికి 42ఏళ్లు సర్పంచ్‌గా సేవలందించిన గవిగట్టు నరసప్ప 14వ వర్ధంతి వేడుకలు గురువారం బసలదొడ్డి గ్రామంలో గ్రామ ప్రజలు, ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా నరసప్ప 1964నుండి 2011వరకు గ్రామానికి సర్పంచ్‌గా సేవలందించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా నరసప్పను గ్రామప్రజలు రెండుసార్లు మినహాయిస్తే ఎన్నిక జరిగిన ప్రతిసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒకసారి మహిళా రిజర్వేషన్ కావడంతో ఆయన సతీమణి జి అంజినమ్మ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. మిగతా కాలమంతా నరసప్ప గ్రామానికి సర్పంచ్‌గా సేవలందించారు. ఆయన మంచితనం ప్రజలకు ఏదో చేయాలనే తపన పేదప్రజలకు అందించిన సహాయ,సహకారాలే 42ఏళ్లుగా నరసప్పను సర్పంచ్‌గా ఎన్నుకున్నారని గ్రామస్తులు తెలిపారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా గ్రామంలో కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామస్తులు విగ్రహం ఏర్పాటు చేశారు. ఒకసారి సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత మరోసారి సర్పంచ్‌గా ఎన్నిక కావాలంటే ఈరోజుల్లో అంత ఈజీ పని కాదు. ఏకంగా 42ఏళ్లు ఒకే వ్యక్తి ఒకే గ్రామానికి సర్పంచ్‌గా ప్రజలు ఎన్నుకున్నారంటే ఆయన చేసిన సేవలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. నరసప్ప చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోమని గ్రామస్తులు తెలిపారు. నరసప్ప లాంటి నిస్వార్థమైన వ్యక్తులు ప్రజా సేవలో కొనసాగినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన లేనిలోటు నేటికీ బసలదొడ్డి గ్రామానికి ఎవ్వరూ పూడ్చలేరని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ప్రజా సేవ చేస్తూ సర్పంచ్ నరసప్ప 2011లో అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ మంత్రి బివి మోహన్‌రెడ్డి ముఖ్య అనుచరుడుగా రాజకీయ గుర్తింపు పొందారు. ఆయన రాజకీయ వారసుడుగా ఆయన పెద్దకుమారుడు బసలదొడ్డి ఈరన్న టిడిపి మండల కన్వినర్‌గా కొనసాగుతున్నారు. అలాగే నరసప్ప రెండో కుమారుడు లక్ష్మీకాంత్ భార్య శారదా లక్ష్మీకాంత్ ఎంపిపిగా పెద్దకడుబూరు మండలానికి సేవలందించారు. నరసప్ప కుటుంబం రాజకీయ అరంగ్రేటం నుండి నేటికీ టిడిపి పార్టీలో కొనసాగడం విశేషం. ఏదిఏమైనా నేటి తరంరాజకీయ నాయకులు కొంత స్వార్థ ం వదిలిపెట్టి నిస్వార్థంతో పనిచేసే వారే రాజకీయాల్లోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. నరసప్ప సర్పంచ్‌గా చేసిన సేవలను నేటితరం సర్పంచ్‌లు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడు మాకోద్దు

ప్యాపిలి మార్చి 20ప్రభాతవార్త: అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుడు మాకోద్దని విద్యార్థినీలు ధ్వజమెత్తారు. మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామంలో గురువారం విద్యార్థినీలు మాట్లాడుతూ పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోదించే ఉపాధ్యాయుడు బొజ్జ న్న గత రెండు సంవత్సరాలు నుండి అసభ్య పదజాలంతో దూషి స్తున్నారని తెలిపారు. యూట్యూబ్ వీడియోస్ చూపిస్తూ ముట్టకూడనిచోట తాకుతూ 9, 10 తరగతి అమ్మాయిలను లక్ష్యంగా చేసుకొని బూతులతో తిడుతున్నారని పేర్కొన్నారు. తరగతి గదిలో తెల్లగా వున్న అమ్మాయిలను ఒక పక్క, నల్లగా వున్న అమ్మాయిలను ఒక పక్క, కులాల వారీగా కూర్చోబెడుతూ అమ్మాయిలను చాలా చిన్న చూపుతో మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయుడు చేస్తున్న వేధింపులను విద్యార్థినులు తల్లి తల్లితండ్రులకు చెప్పడంతో కీచక ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేయాలని బాలికల తల్లితండ్రులు గుంపులు గుంపులుగా పాఠశాలకు చేరుకున్నారు. అయితే బొజ్జన్న గత రెండు రోజులుగా పాఠశాలకు రాకుండ దాక్కున్నారు. కీచక ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేసి ఫోక్స్ యాక్ట్ కింద కేసు పెట్టాలని పోలీసు అధికారులను విద్యార్థుల తల్లితండ్రులు కోరారు....

హాస్టల్ విద్యార్థినీయులకు బస్సు నడపాలి.

గుడిసి కృష్ణమ్మ సేవా కమిటీ

ఆదోని మార్చి 20 ప్రభాతవార్త : విద్యార్థులకు పరీక్షలు సందర్భంగా ఒక్కరోజు మరిచ్చి ఒకరోజు స్కూల్ ను నడపతుండడంతో విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అందుకోసం గురువారం ఆదోని ఆర్టీసీ డిపో మేనేజర్ కి గుడిసె అది కృష్ణమ్మ సేవ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు సేవా కమిటీ సభ్యులు. ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని విక్టరీ పెట్ట నందు ఉన్నటువంటి బిసి బాలికల హాస్టల్ దాదాపుగా నాలుగు నెలల క్రింద ఏర్పాటు చేసినారు మొన్నటి వరకు ఆదోని ఆర్టీసీ డిపో వారు బాలికల కోసం స్కూల్ విద్యార్థి కోసం ఉచిత బస్సు నడిపేవారు అయితే గత పది రోజులకు నుంచి విద్యార్థులు ఉదయం పూట హాస్టల్ నుండి దాదాపు రెండు కిలోమీటర్ల వరకు నడుచుకుంటా పోతున్నారు వేసవికాలం నందు మధ్యాహ్నం 1.30 నిమిషాలకు ఆదోని ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ హై స్కూల్ మధ్యాహ్నం 1: 30 నిమిషాలకు బడి వదులుతున్నారు ఆ సమయం మిట్ట మధ్యాహ్నం హై స్కూల్ నుండి విక్టోరియా పేటలో ఉన్నటువంటి హాస్టల్ వరకు మండుటెండలో నడుచుకుంటూ వస్తున్నారు కావున స్కూల్ బస్సును టైమింగ్ మార్చి ఉదయం 7.30 గంటలకు మరియు మధ్యాహ్నం 1: 30 నిమిషాలకు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ని కోరడమైనది ఈ కారిక్రమాల్లములో భారత్ వీరేష్ రాఘవేంద్ర రెడ్డి సేనుల అల్తాఫ్ చిరంజీవి నరసింహ చంద్ర సాబీర్ అలీ సయ్యద్ టీడీపీ నాయకులు పాలుగోన్నారు

పంచాయతీ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి..

– ఎంపీడీఓకు విన్నవించిన పంచాయతీ కార్యదర్శులు

హాలహర్వి, మార్చి20, ప్రభాతవార్త;

పనిభారం తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు గురువారం సా ్థనిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రకాల సర్వేల పేరుతో పంచాయతీ కార్యదర్శులకు పనిభారం మోపిందన్నారు. కనీసం రెండో శనివారం, ఆదివారం సెలవు దినాల్లో కూడా పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిభారం వల్ల మానసికంగా, శారీరకంగా, ఒత్తిడికి గురై అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోయారు. పనిభారంతో పంచాయతీ కార్యదర్శులను వేధించడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రకాల సర్వేలతో రాత్రి 10 గంటల వరకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పనిభారం తగ్గించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అజీజ్, హరిబాబు, శ్రీనివాసులు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు శిక్షణా కార్యక్రమం

పగిడ్యాల, మార్చి 20,ప్రభాతవార్త

స్థానిక శ్రీశక్తిభవనంలో గురువారం అంగన్వాడీ టీచర్లకు శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. పోషణ్‌భీ, పడాభీ ఉద్దేశాలను వివరించారు. ఆధార్‌శీల, 1) మూడు సంవత్సరాల నుండి 7సంవత్సరాల పిల్లలకు ఆహారం విద్యా, 2) నవచేతన గర్భవతి నుండి మూడు సంవత్సరాల పిల్లల ప్రేరణ మొదలగు అంశాలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు పావణి, శేషమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జీఎంకు వినతి

ఆదోనీలీగల్, మార్చి20, ప్రభాతవార్త; ఆదోని రైలే ్వస్టేషన్‌లో నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైలే ్వ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్‌సీఆర్‌ఈఎస్) కార్యదర్శి కలాధర్‌రెడ్డి, చైర్మన్ దేవకుమార్, వైస్ చైర్మన్ విజయ్‌లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆదోనికి తనిఖీ నిమిత్తం వచ్చిన రైలే ్వ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కు ఘన సన్మానం చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఆదోని రైలే ్వ ఖాళీ స్థలంలో కార్మికుల కోసం మెడికల్ యూనిట్‌ను, రైలే ్వ కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్లే గ్రౌండ్, పార్కును కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంఘ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన డీపీఓ

గడివేముల, మార్చి20, ప్రభాతవార్త; నంద్యాల జిల్లా డీపీఓ జమీల్ గడివేముల్ల గ్రామ పంచాయతీని గురువారం సందర్శించారు. సాలిడ్స్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌ను పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులు, సర్వే కార్యకలాపాలను తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు వ్యర్థాలను కాలువల్లో, ప్రజా స్థలాల్లో వేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వాసుదేవగుప్తా, ఈఓఆర్‌డీ మహిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇల్లు వచ్చే వరకు పోరు ఆగదు

నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త

ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు, ఇంటిస్థలాలు ఇచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి పోరాడుతుందని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్‌లు తెలిపారు. ఇల్లులేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన గురువారం అర్జీదారులతో రెవెన్యూ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించిన అనంతరం తహశీల్దారు ప్రియదర్శినికి అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.బాబాఫకృద్దీన్, కె.ప్రసాద్‌లు మాట్లాడుతూ నంద్యాలలో ఇల్లులేని నిరుపేదలు ఒక్కొ ఇంటిలో రెండు, మూడు సంసారాలు ఉంటూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని సిపిఐ పట్టణసమితి ఆధ్వర్యంలో నంద్యాలలోని వార్డువార్డులు తిరిగి లబ్దిదారుల వివరాలు సేకరించామన్నారు. తహశీల్దారు స్పందిస్తూ అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇళ్లస్థలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నంద్యాల పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాలు అందించేందుకు సిపిఐ పేదలతరపున ఎందుకైనా సిద్ధమని సిపిఐ నాయకులు స్పష్టం చేశారు. ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళాసమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి, పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, గోస్పాడు సిపిఐ కార్యదర్శి హరినాథ్, సిపిఐ నాయకులు సుబ్బరాయుడు, మాబాష, మాలిక్, హుసేన్‌త ఓ పాటు 150 మంది అర్జీదారులు పాల్గొన్నారు.

27న పెసరవాయి గ్రామ ఉప సర్పంచ్ ఎన్నిక

– వార్డుమెంబర్‌లందరూ హాజరుకావాలి : ఎంపీడీఓ వాసుదేవగుప్త

గడివేముల, మార్చి20, ప్రభాతవార్త; మండలంలోని పెసరవాయి గ్రామ పంచాయతీకి ఉప సర్పంచ్ అయిన జి.సాయిసుధ 23-11-2024వ తేదీన రాజీనామా చేసినందువల్ల సదరు పోస్టు ఖాళీ ఉందని ఎంపీడీఓ వాసుదేవగుప్తా గురువారం తెలిపారు. ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ పోస్టును ఈనెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు భర్తీ చేసేందుకు స్పెషల్ మీటింగ్‌ను పెసరవాయి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రామ ఉప సర్పంచ్‌ను ఎన్నుకునేందుకు పెసరవాయి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్‌లందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

చెన్నకేశవ ఆలయ నిర్మాణంపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

– విచారణ చేసేందుకు దేవాదాయశాఖ అధికారుల ఎదుట వాగ్వివాదం
– సిఐ రంగప్రవేశంతో సద్దుమణిగిన గొడవ

పాములపాడు (రూరల్), మార్చి 20, ప్రభాతవార్తః పాములపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం శ్రీచెన్నకేశవ స్వామి ఆలయం, ఆంజనేయస్వామి దేవాలయాలు నిర్మాణంలో ఉన్నాయి.గ్రామానికి చెందిన కొంత మంది దళిత సామాజిక తరగతికి చెందిన వారు చెన్నకేశవస్వామి ఆలయం నిర్మించడం లేదని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు పిజిఆర్‌లో ఫిర్యాదుచేశారు. ఈ ఫిర్యాదుపై ఎన్‌డోమెంట్ అధికారులు డిఈ మోహన్, ఈఈ జనార్ధన్, ఏఈ రవికుమార్‌రెడ్డి, సప్తతి సుబ్రమణ్యం, నారాయణలు విచారణ చేసేందుకు పాములపాడు వచ్చారు. రామాలయం వద్ద విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకొని అధికారులు, ఫిర్యాదుదారులపై వాగ్వివాదానికి దిగారు. ఈవిషయం తెలుసుకున్న ఆత్మకూరు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి గొడవలు జరగకుండా అందరిని స్టేషన్ వద్దకు పిలిపించి ఇరువర్గాలతో వేర్వేరుగా మాట్లాడారు. ఎండోమెంట్ అధికారులతో విషయాన్ని తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి గ్రామ పెద్దలతో మాట్లాడి ఎలాంటి గొడవలు లేకుండా సద్దుమణిగించారు.

చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణం జరుగుతుందిః పిజిఆర్‌లో వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఎండోమెంట్ డిఈ మోహన్ మీడియాతో మాట్లాడుతూ ఫిర్యాదుదారులు పాత ఆలయంలో చెన్నకేశవస్వామి ఆలయం ఉండేదని ఆ స్థలంలో నూతనంగా నిర్మించే దేవాలయాల్లో చెన్నకేశవస్వామి ఆలయం నిర్మించలేదని కలెక్టర్‌కు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. దేవాదాయశాఖ తరుపున రూ.60 లక్షలకు నివేధిక పంపామని నిధులు మంజూరైతే నిర్మాణం పనులు ముందుకు సాగుతాయని తెలిపారు.

మొక్కుబడిగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

తుగ్గలి,మార్చి 20,ప్రభాతవార్త: మండల కేంద్రమైన తుగ్గలిలోని 23 గ్రామ పంచాయితీలో 2023 ఏప్రిల్ 1 నుండి 2024 మార్చి 31 తేదీ వరకు ఉపాధి మామీ పనులలో భాగంగా రూ.30 కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పంచాయితీరాజ్, ఆర్‌ధభ్ల్యూఎస్ ఇరిగేషన్ పనులకు సంభంధించి అవకతవకలు నిగ్గు తేల్చేందుకు ఎస్ఆర్‌పి ముత్యాలనాగార్జున నేతృత్వంలో ఏడు మంది డిఆర్పీలతో జరిగిన పనులపై సమాచారాన్ని సేకరించి అన్ని గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీశక్తి భవనం ఆవరణంలో అడిషనల్ పీడి మాధవిలత ఆధ్వర్యంలో 18వ సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.పి.అద్దంకి ఎర్రనాగప్ప హాజరయ్యారు. 23 గ్రామ పంచాయితీలలో ఉపాధి హామీ పనులపై సేకరించిన సమాచారం డిఆర్పీలు రెండు రోజుల పాటు చదివి వినిపించారు.(ఎంజిఎన్‌ఆర్) 2145 వర్కులు చెప్పడం జరిగిందన్నారు. వాటికి వేజ్ మెటీరియల్ పేమెంట్ రూపాన రూ.25,73,33,592లు ఇవ్వడం జరిగిందన్నారు.పంచాయితీరాజ్ 32 పనులకు రూ.12,91,9,912లు ఇవ్వడం జరిగిందన్నారు.ఆర్‌ధభ్ల్యూఎస్ రెండు పనులకు గాను రూ.20,895లు ఇవ్వడం జరిగిందని వినిపించారు. ఈ పనులలో జరిగిన అవకతవకలకు అడిషినల్ పీడి మాధవిలత రూ.4,10,189లు రికవరీ, రూ.3,51,500లు జరిమానాకు ఆదేశించడం జరిగింది. జరిగిన ఉపాధి హామీ సామమాజిక తనిఖీ ప్రజా వేదిక తూతూ మంత్రంగా సాగిందని జాతీయ ఉపాధి మామీ పథకం అక్రమార్కులకు వరంగా మారిందని,పథకం అమలులో కోట్ల రూపాయలు పక్కదారి పట్టిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కేవలం సామాజిక తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారన్నా విమర్శలు ప్రజల నుండి విమర్శలు గట్టిగా వెల్లువెత్తున్నాయి. జరిగినటువంటి ఉపాధి హామీ పనుల్లో ఎన్నో అవినీతి అక్రమాలు అవతతవకలు జరిగినప్పటికి ఈ డబ్బులను రికవరీ చేయడంలో సంభంధిత అధికారులు మొఖం చాటేస్తున్నారని ప్రజలు వివర్శిస్తున్నారు.

రికవరీలో కనిపించని నిభద్దత... ఉపాధి మామీ పథకంలో కల్పించిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టిన అధికారుల భృంధం తిరుకొండను తవ్వి ఎలుకకను పట్టిన చందంగా ఉందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు,. ఉపాధి మామీ పథకంలో జరిగిన అక్రమాలపై అధికారుల అలసత్వం పుట్టుకొస్తున్నట్లు కనిపిస్తుంది. కోట్లలో జరిగిన పనులకు అవినీతి అక్రమాలతో పక్కదారి పడుతున్న రికవరీ గట్టిగా చర్యలు తీసుకున్న దాకలాలు కనిపించడంలేదంటు అధికారులను పలువురు విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి లోకేశ్వర్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఆదినారాయణ, ఎం.పి.డి.ఓ. విష్ణుమోహన్, ఏపివోలు హేమసుందర్, రామకృష్ణ, టిఏలు,ఏఎఫ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్శిటీ నూతన వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు

కర్నూలు హాస్పిటల్, మార్చి 20, ప్రభాతవార్తః రాయలసీమ యూనివర్శిటీ నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన బసవరావును తెలుదేదేశం పార్టీ ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవిలు గురువారం బసవరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాయలసీమ యూనివర్శిటిలో విద్యార్థుల కొరకు మరికొన్ని అడ్వాన్స్డ్ టెక్నికల్ కోర్సులను అందజేయాలని విన్నవించారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికమైన యూనివర్శిటిని మరింత తీర్తిదిద్దుతూ విద్యార్థుల కోసం కృషిచేస్తానని వీసీ తెలియజేశారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

గడివేముల, మార్చి20, ప్రభాతవార్త;

మండలంలోని గడిగరేవుల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మారెన్న గురువారం గుండెపోటుకు గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు. మారెన్న మృతి తీరనిలోటని వాపోయారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

కెజీబీవీల్లో ప్రవేశానికి ఈనెల22 నుంచి ఆన్‌లైన్ ధరఖాస్తుల స్వీకరణ

వెల్దుర్తి,మార్చి20,ప్రభాతవార్త : 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6వతరగతి,ఇంటర్ ప్రవేశాలకోసం ,7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకై బాలికల నుంచి ఆన్‌లైన్ ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్దుర్తి కెజిబివి ప్రిన్సిపాల్ షాకీరాబేగం అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ అనాథలు,బడిబయట పిల్లలు,డ్రాపౌట్స్(బడిమానేసిన వారు)పేద,ఎస్సీ,ఎస్‌టి.బిసి, మైనారిటీ,బిపిఎల్ బాలికలు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్ ద్వార వచ్చిన ధరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వార సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు.పాఠశాల నోటీస్‌బోర్డులో సైతం అతికించడం జరుగుతుందన్నారు.ఆన్‌లైన్ ధరఖాస్తులు మార్చి22 నుంచి ఏప్రిల్ 11వరకు అందుబాటులో ఉంటాయన్నారు.

వెల్దుర్తి సచివాలయాల్లో స్టేషనరీ కొరత

– దాదాపు 8 నెలల నుంచి మరమ్మత్తుకు నోచుకొని ప్రింటర్
– ఉచిత టైలరింగ్ శిక్షణకు సంబంధించి ధరఖాస్తులు ఇచ్చేందుకు పేపర్లు లేని వైనం..
– గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించామంటున్న సచివాలయం సిబ్బంది...

వెల్దుర్తి,మార్చి20,ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం-1,2లో స్టేషనరీ కొరత ఉందని సమాచారం.సచివాలయం-1లో ఆన్‌లైన్ సేవలు పొందేందుకు వచ్చిన ధరఖాస్తుదారులకు ధృవీకరణపత్రాలు ఇచ్చేందుకు ప్రింటర్ లేకపోవడంతో గ్రామపంచాయతీ వద్దకు పంపాల్సిన పరిస్థితి నెలకొంది.దీంతో ధరఖాస్తుదారులు మీరు మమ్మల్ని అక్కడకు ఇక్కడకు తిప్పుతున్నారని వాపోతున్నారు.ఈ సచివాలయంలో ప్రింటర్ మరమ్మత్తుకు నోచుకోక దాదాపు 8 నెలలు అవుతుందని తెలిసింది.ఇక సచివాలయం-2లో ఉచిత టైలరింగ్ శిక్షణకు సంబంధించి ధరఖాస్తుదారులు (మహిళలు) వచ్చి ధరఖాస్తులు ఇవ్వమని కోరగా అవి ఇచ్చేందుకు పేపర్లు లేని పరిస్థితి అప్పటికి సచివాలయం సిబ్బంది తమ స్వంత డబ్బులతో వారికి ఏలాగోలా పేపర్లు తెప్పించుకొని ఇస్తున్నారు.అయితే ఇలా కొరత ఎందుకు జరుగుతుందని తెలుసుకోగా తమ సచివాలయంలో పేపర్ల కొరత ఉందని గ్రామపంచాయతీ అధికారులకు తాము విన్నవించామంటున్నారు.విన్నవించిన స్టేషనరీ కొరత ఎందుకు ఏర్పడుతుందో మరి పాలకులు పట్టించుకోవడం లేదో అధికారులు పట్టించుకోవడం లేదో మండల అధికారులకే తెలియాలి.దీంతో ధరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒక్కోసారి ఇంటర్‌నెట్ కనెక్షన్ సైతం బిల్లులు కట్టక ఆన్‌లైన్‌సేవలు నిలిచిపోయిన సందర్భాలు సచివాలయాల్లో జరుగుతున్నాయి.

మహిళలు కట్టుమిషన్ శిక్షణను సద్వినియోగము చేసుకోండి

కోవెలకుంట్ల, మార్చి 20,ప్రభాలతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పరేషన్ ద్వార మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను ఏర్పాటు చేసిందని దానిని ప్రతి బిసి కేటగారికి చెందిన మహిళలే సద్వినియోగము చేసుకోవాలని యంపిడిఓ వరప్రసాదు చెప్పారు గురువారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం బిసి మహిళలను తమ కాళ్ల మీద వారు నిలబెట్టడానికిమహిళలకు కట్టుమిషన్ శిక్షణ ఏర్పాటు చేసిందని చెప్పారు. దీని ద్వారా కుట్టుమిషన్ నేర్చుకున్నా మహిళలకు ప్రభుత్వమే ఉచితంగా కుట్టుమిషన్ కూడా అందించము జరుగుతుందనిప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు అయన చెప్పారు.జ 2024-2025 అర్థిక సంవత్సరములో రాష్ట్రంలోని 26 జిల్లాలో 26 నియోజక వర్గాలో ప్రతి నియోజక వర్గానికి 3000 కుట్టుమిషన్ మంజూరు చేయన్నుట్లు చెప్పారు. దీనికి కావల్సిన అర్హతలు ఏపి నివాసి అయిఉండాలని సరిఅయిన అదారుకార్డు, కులదృవీకరణ పత్రము అదామ దృవీకరణ పత్రము 20 నుండి 40 సంవత్సరాలు మద్య ఉండాలని చెప్పారు. సంవత్సరానికి 1.5లక్షల అదాయం ఉంచకూడదని వితంతువులు, దివ్యాంగ మహిళలకు ప్రాదాన్యత కల్పిస్తామన్నారు. శిక్షణ తీసుకనే సమయంలో కనీసము 70శాతము హాజరు ఉంటేనే కట్టుమిషన్ ఉచితంగా ఇవ్వడము జరుగుతుందని చెప్పారు.

ప్రయాణికులు దాహార్తి తీర్చడానికి ఉచిత కూలింగు మినరల్ వాటరు

కోవెలకుంట్ల,మార్చి 20,ప్రభాతవార్త : వేసవి కాలంలో పట్టెడు అన్నము పెట్టడము కంటే గ్లాసులు మంచినీళ్లు ఇవ్వడము ఎంతో పుణ్యమనే ఉద్దేశ్యంలో సత్యసాయా సేవాసమితి కోవెలకుంట్ల బ్రాంచీ సభ్యులు అర్టిసి బస్టాండులో ఉచిత కూలింగు మినరల్ వాటరు మిషన్ ఏర్పాటు చేశారని డియం తిరుపతయ్య చెప్పారు. గురువారము ఉదయం కోవెలకుంట్ల సత్యసాయి సేవాసమితి సభ్యులు ఈ వాటర్ మిషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈకార్యక్రమంలో డాక్టరు వెంకటేశ్వరరెడ్డి సమితి సభ్యులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలి

గోనెగండ్ల,మార్చి,19,ప్రభాతవార్త : గోనెగండ్ల మండలంలోని గత కొంత కాలంగా అసంపూర్తిగా మిగిలిన పాఠశాల భవన నిర్మాణ పనులను క

మున్సిపల్ కార్పొరేషన్‌ను అవినీతిమయం చేసిన మేయర్ బి వై రామయ్య

– సోమిశెట్టి వెంకటేశ్వర్లు

కర్నూలు హాస్పిటల్, మార్చి 20, ప్రభాతవార్తః

మున్సిపల్ కార్పొరేషన్‌ను అవినీతిమయం చేసిన మేయర్ బి వై రామయ్య ఆ పదవికి అనర్హుడని తక్షణమే రాజీనామా చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేయర్ బి వై రామయ్య చేసిన దోపిడి గురించి వివరించారు. స్థానిక సంస్థల్లో బి వై రామయ్య పోటీచేసేముందు సమర్పించి అఫిడవిట్‌లో స్థిర, చర ఆస్తులెన్ని, 2024లో పోటీచేసే ముందు సమర్పించిన అఫీడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు విఫరీతంగా పెరిగినట్లు పేర్కొన్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో ఏమి వ్యాపారాలు చేసి ఇంత పెద్దమొత్తంలో ఆస్తులు సంపాదించావు అన్నారు. మీ బ్యాంకు అకౌంట్లను పరిశీలించినట్లయితే రకరకాలుగా మున్సిపల్ కాంట్రాక్టర్ల దగ్గర ముడుపులు పొందినట్లు బయటపెడతామన్నారు. గతంలో ప్రభుత్వంలో బిల్లులు రాక కాంట్రాక్టర్లు రోడ్డుపాలయ్యారు. వారిని కూడ నీవు టెండర్లు ఇప్పిస్తానని పనుల్లో నాణ్యత లోపించిందని లక్ష రూపాయలు వారి నుండి పొందావు. ఇవి నీమీద మరెన్నో ఆరోపణలున్నాయి. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌ను అవినీతిమయం చేసిన నీవు నీపై వచ్చిన ఆరోపణలపై స్పందించాలని లేనిపక్షంలో అవినీతికి పాల్పడిన నీవు మేరయ్ పదవికి అనర్హుడవు అన్నారు. కార్యక్రమంలో కె నాగేంద్రకుమార్, నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, కార్పొరేటర్లు జి ఎల్‌వి సుజాత, 6వ వార్డు హాకీం, 8వ వార్డు పరమేష్, 12వ వార్డు క్రాంతికుమార్, 14వ వార్డు జకీయా అన్సారీ, 16వ వార్డు విజయకుమారి, 17వ వార్డు కైప పద్మలతరెడ్డి, 24వ వార్డు రమణమ్మ, 45వ వార్డు మాణిక్యమ్మ భర్త సుంకన్న, ఎస్ అబ్బాస్, బి రామాంజనేయులు, బొల్లెద్దుల పవన్, జిఎల్‌వి శేషయాదవ్, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో షిప్పింగ్‌హార్బర్లను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు

– రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖమంత్రి బిసి.జనార్దనరెడ్డి

నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలో షిప్పింగ్ హార్బర్లను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి స్పష్టం చేశారు. గురువారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రాష్ట్రంలో షిప్పింగ్ హార్బర్లపై అడిగిన ప్రశ్నలకు మంత్రి బిసి.జనార్దనరెడ్డి సమాధాన మిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం మూడు షిప్పింగ్ హార్బర్లు పనిచేస్తున్నాయన్నారు. 2019-24 మధ్యకాలంలో 9 కొత్త షిప్పింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిపాదించారన్నారు. ఫేజ్1లో ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, జువ్వలదిన్నె ఉన్నాయన్నారు. ఫేజ్2లో 5షిప్పింగ్ హార్బర్లు బుడగట్లపాలెం, పూడిమడక, ఓడరేవు, కొత్తపట్టణం, బియ్యపుతిప్ప ఉన్నాయన్నారు. 2024 మార్చి వరకు షిప్పింగ్ హార్బర్లపై రూ.970.56కోట్లు వ్యయం చేశారన్నారు. ఫేజ్1లో నాలుగు షిప్పింగ్ హార్బర్లలో జువ్వలదిన్నె 86,75శాతం, నిజాంపట్నం 64.71శాతం, మచిలీపట్నం 61.89శాతం, ఉప్పాడ 62.9శాతం మేర పనులు పూర్తయ్యాయన్నారు. ఫేజ్2 హార్బర్లలకు సంబంధించిన పనులను అప్పగించామన్నారు. భూసమస్యలు, మౌలికసదు పాయాలపై నిర్ణయం, ఖరారైన భౌతికపనులు ప్రారంభించబడతాయన్నారు, రాష్ట్రంలో షిప్పింగ్‌హార్బర్లను ప్రవేటీకరించే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద లేవని సభకు మంత్రి బిసి. జనార్దనరెడ్డి తెలిపారు.

రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసిన యంయల్ఎ జ్యోతుల నెహ్రూ

నంద్యాల, మార్చి 20,ప్రభాతవార్తప్రతినిధి

సచివాలయంలో రాష్ట్ర రోడ్డుభవనాలు పెటుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డిని జగ్గంపేట యంయల్ఎ జ్యోతులనెహ్రూ, ఏపి రోడ్డుడెవలప్‌మెంటు కార్పరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు కలిశారు. ఈసందర్భముగా జగ్గంపే నియోజకవర్గంలో రోడ్డు అబివృద్ధి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు నెహ్రూ దీనికి మంత్రి బిసి సానుకూలంగా స్పందించి తన దృష్టికి తెచ్చిన అంశాలను తప్పక పరిస్కరిస్తానని చెప్పారు.

సారాతయారీదారులకు బెల్లం సరఫరా చేస్తే కేసులు నమోదు చేస్తాం

– వ్యాపారస్థులను హెచ్చరించిన ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదుల్

– ఎక్కువ బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలను తెలపండి

ఆదోనిటౌన్, మార్చి20, ప్రభాతవార్త;

సారా వ్యాపారస్థులకు బెల్లం సరఫరా చేస్తే జైలు శిక్ష తప్పదని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో పట్టణంలోని హోల్‌సేల్ బెల్లం దుకాణాల వ్యాపారస్థులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బెల్లం వ్యాపారం చేసేటప్పుడు అవసరమైన వారికి ఐదు కేజీలు తప్పా అధికంగా విక్రయించకూడదన్నారు. ఆధార్ కార్డులను సేకరించి వారి వివరాల ఆధారంగా విక్రయించాలన్నారు. అత్యధిక మొత్తంలో బెల్లం నాటుసారా తయారు చేసే వారికి విక్రయించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అధిక మొత్తంలో బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలను ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు.

ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలి

– ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర

కర్నూలు హాస్పిటల్, మార్చి 20, ప్రభాతవార్తః

ఆర్యవైశ్యులకు ఉపాధి కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను సబ్సిడీతో కూడిన వివిధ రుణాలను వివిధ వ్యాపారాలు ఏర్పాటుచేసుకొని లబ్ధిపొందేందుకు ఈనెల 22 లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి అపైన డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉంటున్న 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసులోపు వారికి కుల ధృవీకరణ పత్రం, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు వంటి పత్రాలతో అన్‌లైన్ చేసుకోవాలని లక్ష రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు 40 శాతం నుండి 50 శాతం వరకు సబ్ స్టీల్ అందజేయడం జరుగుతుందని జనరిక్ మందుల షాపుల కొరకు రూ.8 లక్షల వరకు 50 శాతం సబ్సిడితో కూడిన రుణాలు కూడ కార్పొరేషన్ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ఆర్థికంగా వెనబడిన ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాఠశాలల్లో మౌలికవసతులు లేకపోతే చర్యలు తీసుకుంటాం

– ఎంఇఓ ఇందిర

వెల్దుర్తి,మార్చి20,ప్రభాతవార్త : మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకపోతే చర్యలు తీసుకుంటామని ఎంఇఓ ఇందిర అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శారద విద్యానికేతన్ పాఠశాలలో గురు వారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. త్రాగునీరు ఏర్పాటుపై ఆ పాఠశాల నిర్వాహకులు జలప్రతాప్, కాత్యాయినీని అడిగి తెలుసుకున్నారు. ప్రతి గదిలో ఫ్యాన్లు ఏర్పాటుచేయాలన్నారు. మండుతున్న ఎండల్లో విద్యార్థులకు వడదెబ్బలు తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొందరు పాఠశాలకు తినకుండా వచ్చి ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారికి ఓఆర్ఎస్ ద్రావణంను ఇచ్చి తల్లితండ్రులకు సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యసేవలు అందించాలన్నారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలన్నారు.

రైతులకు ఉపయోపడే ఫామ్ ఫండ్ ఎయిర్‌పోర్టుకు దగ్గరలో..ఉండాలి

కల్లూరు, మార్చి 20, ప్రభాతవార్తః

రైతులకు ఉపయోగపడే ఫామ్ ఫండ్ ఎయిర్ పోర్టుకు దగ్గరలో ఉండాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 22న పాణ్యంనియోజకవర్గ పూడిచెర్ల గ్రామం ఓర్వకల్లు మండలంలో ఫామ్‌ఫండ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్నారని ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటి సిఎం పర్యటన విజయవంతం చేయాలని నియోజకవర్గ ఉమ్మడి కూటమి టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చింతా సురేష్‌బాబు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగుపురుశోత్తమ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి రామాంజనేయులు, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కె పార్వతమ్మ, రవీంద్రా విద్యాసంస్థల అధినేత సుబ్బయ్య, మాజీ ఎంపీపీ మదేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌యాదవ్, సింగిల్ విండో మాజీ ప్రసిడెంట్ ఎంవి రామకృష్ణ, ఓర్వకల్లు మండల కన్వీనర్ గోవిందరెడ్డి, వాణిజ్యవిభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, నియోజకవర్గ ఉమ్మడి కూటమి టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నందికొట్కూరు మార్కెయార్డు చైర్మన్ ఎస్సీలకు రిజర్వ్ ?

నందికొట్కూరు,మార్చి 20,ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టేందుకు సిద్ధం కావడంతో నాయకులు ఎవరి పరిదిలో వారు పావులు కదుపుతున్నారు. నందికొట్కూరు మార్కెట్ యార్డు ఏర్పాటు అయినప్పటి నుండి ఇంత వరకు ఓసీలే చైర్మన్‌గా కొనసాగారు. ప్రస్తుతం కూడా ఓసీలకే చైర్మన్ పదవి వస్తుందని 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేసిన కొంత మంది పేర్లు బయటికి వచ్చాయి. అయితే అనూహ్యంగా నందికొట్కూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ అయినట్లుగా టిడిపిలోని కొంత మంది ఎస్సీ నాయకులు అమరావతికి వెళ్ళి మంత్రులను కలిసి చైర్మన్ పదవి కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తుండడంతో రిజర్వేషన్ అయిందా లేదా అని ఆరా తీస్తున్నారు. ఇటీవలే టిడిపి నాయకుడు తమ్మడపల్లె విక్టర్ అమరావతిలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావల కేశవ్‌తో పాటు పలువురిని కలిసి చైర్మన్ పదవి ఇవ్వాలని కోరడం చర్చనీయాంశమైంది. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వ్ అయితే తొలి దళిత మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

అంగన్‌వాడీలకు శిక్షణ కార్యక్రమం

బనగానపల్లె, మార్చి20, ప్రభాతవార్త:

జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న ఎర్లీ చైల్డ్ హుడ్ పోషణ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలకు పోషణ్ బీ పడాయ్‌బీ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం సీడీపీవో ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో నాలుగు మండలాల్లో సూపర్‌వైజర్లు నిర్వహించారు. 0-3 సంవత్సరాల లోపు పిల్లలకు 3-6సంవత్సరాలలోపు పిల్లలకు పోషకాహారం అందించడంతోపాటు పిల్లలకు సమగ్ర శిక్షణ ఇవ్వాలనే విషయం పై మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీడీపీవో తెలిపారు. బనగానపల్లె పట్టణంలో కస్బా పాఠశాలలో, కోవెలకుంట్ల పట్టణంలో ఉర్దూ పాఠశాలలో, కొలిమిగుండ్లలో మండల పరిషత్ కార్యాలయంలో, అవుకు మండలంలోని గుండ్లశింగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్లు చిట్టెమ్మ, లక్ష్మి శైలజ, సాలమ్మలు హాజరై అంగన్‌వాడీలకు శిక్షణ ఇచ్చారు.

ప్రశాంతంగా ముగిసిన గద్దెరాళ్ల మారెమ్మవ్వ దేవర ఉత్సవాలు

– ఆలయ ఈవో ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు

– హుండీ ద్వారా రూ.13.85 లక్షలు ఆదాయం

దేవనకొండ, మార్చి20, ప్రభాతవార్త; మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో మంగళవారం నుంచి ప్రారంభమైన మారెమ్మవ్వ దేవర ఉత్సవాలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఆలయ కార్యనిర్వాహణ అధికారి వీరయ్య ఆధ్వర్యంలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలు హుండీ రూపంలో వచ్చిన ఆదాయాన్ని సిబ్బంది లెక్కించారు. మూడు రోజులపాటు భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ.13,85,144 వచ్చిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి వెల్లడించారు. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది హుండీ ఆదాయం తగ్గిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది బాలసంజన్న, సురేష్, రవి పాల్గొన్నారు.

సిసిరోడ్లను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

రుద్రవరం, మార్చి 20, ప్రభాతవార్త

మండకేంద్రమైన రుద్రవరంలో సిసిరోడ్లను క్వాలిటీ కంట్రోలు అధికారులు గురువారం పరిశీలించినట్లు పిఆర్ ఎఇ కమాల్‌సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.50లక్షల నిధులతో చేపట్టిన 11పనులలో పది పనులు, ఒక కిలోమీటరు పొడవునా ఉన్న సిసిరోడ్డును క్వాలిటీ కంట్రోల్ డిఇ మోహనరావు, ఎఇ నాగలక్ష్మయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రోడ్డు నిర్మాణం కోసం వినియోగించిన మెటీరియల్‌ను సేకరించారు. ఈ మెటీరియల్‌ను నాణ్యత వివరాల కోసం లాబ్‌కు పంపుతామన్నారు. వారి వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ అవినాస్, సువర్ణ, జాస్మిన్, కాంట్రాక్టరు మజ్జిగచంద్ర, తదితరులు ఉన్నారు.

టీబీ డ్యామ్ ను పటిష్ట పరచాలి

– డ్యాం కొత్తగేట్లు ఏర్పాటు చేయాలి

– వర్షకాలం వచ్చేనాటికి పనులు పూర్తి చేయాలి

ఆలూరు,మార్చి ప్రభాతవార్త:

తుంగ భధ్ర డ్యాం కు కొత్తగేట్లు ఏర్పాటు చేసి పటిష్ట పరచాలని ఎల్ఎల్‌సి మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు తప్పెట రామిరెడ్డి అధికార్లకు సూచించారు. గురువారం ఆయన టీబీ డ్యాం షటర్లను పరిశీలించారు. గత ఏడాది ఆగష్టు నెలలో కొట్టుకు పోయిన 19వ గేటును దృష్టిలో ఉంచుకొని ముందుజాగ్రత్త చర్యగా ప్రాజెక్టుకు కొత్త గేట్లను ఏర్పాటు చేయాలన్నారు. 45ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసిన గేట్లు సంధిగ్ధతలో ఉన్నాయన్నారు. డ్యాం అన్ని గేట్లను మార్చడానికి నిపుణుల కమిటీ కూడా సూచించిదన్నారు. మార్చిలో గేట్ల బిగింపు పనులు చేపట్టి, వర్షకాలం ప్రారంభమయ్యే లోపు మే నాటికి పనులు పూర్తిగా చేసేందుకు వీలుగా వెంటనే సమస్యను పరిష్కారించి టెండర్లను పిలవాలని బోర్డు అధికారులను కోరారు. నీటి అవసరాలను తీర్చడానికి రిజర్వాయర్‌లో ఉంచాల్సిన అయిదు టి.యం.సి. నీటిని డెడ్ స్టోరేజిగా ఉంచాలన్నారు...బోర్డు సిఫార్సుల ప్రకారం పావగడ్డ నీటి స్కీం మరియు ఇతర స్థాయిలో దిగువన ఉన్నాయన్నారు. కర్ణాటక రైతులు ఎక్కడ పడితే అక్కడ లిఫ్టులు ఏర్పాటు చేసుకొని నీటిని మళ్ళించుకుంటున్నారన్నారు. దీంతో డ్యాంపై ఆధారపడిన ఆంధ్ర రైతులు, ప్రజలు త్రాగగు నీటి పథకాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు., ఈ విషయంలో అవసరమైన చర్యలు అధికారులు తీసుకోవాలన్నారు. హాగరి వరదలు వస్తే రూ.400 కోట్లు ఇస్తానని చెప్పి దాని గురించి పట్టించుకునే వారే లేరన్నారు. గేట్ల రిపేరి చేఆలంటే కనీసం రెండేళ్ళు పడుతుందన్నారు,. ఈ విషయంపై పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. ఈ విషయంపై రెండు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి డ్యాం ను పటిష్ట పరచాలని ఆయన డిమాండ్ చేశారు.

పాస్టర్ల వేతనాలకు రూ.12.82కోట్లు విడుదల

– మే 2024 నుంచి చెల్లింపు

– రాష్ట్రన్యాయ,మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్

నంద్యాల, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82కోట్లు విడుదల చేసిందని రాష్ట్రన్యాయ మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 8427మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేలు గౌరవవేతనం అందిస్తున్నామన్నారు. గత ఏడాది మేనెల నుంచి పాస్టర్లకు గౌరవవేతనం చెల్లింపునకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గతనెలలో ఇమాములు, మౌజాన్లకు ఆరునెలల గౌరవవేతనం చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసి రూ.45కోట్లు చెల్లించిన అంశాన్ని గుర్తు చేశారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలను అమలుచేస్తుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

మంత్రిని కలిసిన తెదేపా ఇన్‌చార్జి వీరభధ్రగౌడ్

ఆలూరు,మార్చి 20,ప్రభాతవార్త: రాష్ట్ర మైనింగ్ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రనాథ్‌ను ఆలూరు తెదేపా ఇన్‌చార్జి బి.వీరభధ్రగౌడ్, డిసిసి చైర్మన్ మిక్కినేని వెంకట శివప్రాద్ గురువారం మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేయాలని, నియోజకవర్గ సమస్యలతో పాటు కర్ణాటక మద్యం అరికట్టాలని, మైనింగ్ సమస్యలను మంత్రికి వివరిస్తు రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు ప్రాంతమని అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పంధించినట్లుగా టిడిపి నాయకులు తెలిపారు.

నేటి నుంచి పాదయాత్ర భక్తులకు అన్నదానం

ఆదోని రూరల్ మార్చి 20 ప్రభాత వార్త:

ఉగాది పండుగ సందర్భంగా శ్రీ భ్రమరాంబ,శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దర్శనం కోసం ఆదోని మీదగా శ్రీశైలం వెళ్లే పాదయాత్ర భక్తులకు ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆదోని ఎమ్మిగనూరు బైపాస్ రోడ్ లోని శ్రీసరస్వతి దేవి దేవాలయం ఆవరణంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్టు అల్కూరి మఠం మహర్షి విజయ్ కుమార్ స్వామి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి సంవత్సరం శివరాత్రి, ఉగాది పాదయాత్ర వెళ్లే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆదోని ఇలవేల్పు శ్రీమహాయోగి లక్ష్మమ్మ అవ్వ రథోత్సవం సందర్భంగా కూడా అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. దాతల సహకారం మహర్షి మఠం కుటుంబం పూర్తి సహాయ సహకారం అందిస్తుంది అన్నారు. శ్రీశైలం పాదయాత్ర వెళ్లే భక్తులకు మజ్జిగ పంపిణీ మండలం పరిధిలో పెద్దహరివణం గ్రామంలో స్థానిక శివసాయిగణేష్ దేవాలయం ఆవరణంలో హల్వి చిన్నరమేష్, ఉనే గర్జప్ప, బండి తిమ్మప్పమరిస్వామి ఆధ్వర్యంలో భక్తులకు నీళ్ల ప్యాకెట్, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేశారు.

పోషణ్ బి షడై బి పై శిక్షణ..

మిడుతూరు మార్చి 20 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన మిడుతూరులోని ఉర్దూ పాఠశాలలో పోషన్ బి షడబి పై శిక్షణ కార్యక్రమం జరిగింది. పాఠశాలల్లో పిల్లలు ఎలా ఉండాలి వారి పట్ల తల్లిదండ్రుల పోషణ ఆరోగ్యం గురించి కుటుంబాలకు అవగాహన కల్పించారు తల్లి బిడ్డల సంక్షేమంపై జాగ్రత్తలు తీసుకొని నవ చేతనలో భాగంగా పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరాల వరకు ఆరు సంవత్సరంలలో పిల్లల ప్రజల పర్యవేక్షణలో వయసు తగ్గ బరువు ఎత్తు ఉండాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ముఖ్యంగా అనారోగ్యంగా ఉన్న పిల్లల్ని పునరావాస కేంద్రాలకు పంపించవలసినదిగా తెలుపుతూ తల్లితండ్రులకు కూడా అవగాహన కల్పించాలని అంగనవాడి సూపర్వైజర్లు వరలక్ష్మి, రేణుకా దేవి లో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.